01ATP25_01ATP25.qxd 25-06-2024 PM 10:05 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 26 జూన్ 2024 పేజీలు : 04


# నియోజకవర్గ అభివృద్ధికి సాధ్యాసాధ్యాలు వివరించండి

**-వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే అమిలినేని సమీక్ష**



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, జూన్ 25 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధి చేసేందుకు ఉన్న పరిస్థితులు, సాధ్యాసాధ్యాలను వివరించాలని స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అధికారుల సమీక్షా సమావేశంలో అభ్యర్థించారు. సోమవారం ప్రజావేదిక కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉన్న స్థితిగతులను తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అందరు అధికారుల అజెండా అభివృద్ధివైపు సాగాలని అకాంక్షించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అయా శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రజలందరికీ అందించడంలో నిజాయితీగా పనిచేయాలని సూచించారు. కాగా కళ్యాణదుర్గం ప్రాంతంలో తాగునీరు, సాగునీరు సమస్యల పరిష్కారం కోసం చిన్ననీటి పారుదలశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు.

# ఆదరించిన ప్రజలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



అభినందనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, జూన్ 25 ప్రభాతవార్త**

ఎన్నికల్లో తనపై ఎన్నో అసత్యాలు, అబండాలు చేసినా నియోజకవర్గం ప్రజలు తనను ఆదరించి గెలిపించారని వారికి అన్ని వేళలా అండగా వుంటానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం 1వవార్డులో ఏపి దళిత మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందనసభకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఎస్సి, మా బిసి, మా మైనార్టీలు అన్న గత పాలకులు వారిని విస్మరించారన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా వుంటుందన్నారు. కొత్తగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. అలాగే దేవాదాయశాఖకు సంబంధించిన స్థలంలో గత 20 ఏళ్లుగా నివాసం వుంటున్న వారికి పట్టాలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుస్తకాన్ని ఎమ్మెల్యే అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, బిసి సెల్ రాష్ట్ర అధికారప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, పట్టణాధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, శ్రీనివాసులు, ఉడదాల ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్**



రొడ్డు పనులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**శ్రీసత్యసాయి జిల్లా జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి.**


జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలనిజిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్,సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ సంబంధిత అధికారులతో మంగళవారం జాతీయ రహదారి పనుల పరిశీలించారు.ఈ సందర్భంగా బుక్కపట్నం మండలంలో 2 ప్యాకేజీ కింద బుక్కపట్నం పట్టణంలో కొంత భూమి పుట్టపర్తి మండలంలోని పుట్టపర్తి, ఏనుములపల్లి, బ్రాహ్మణపల్లి,పల్లి కప్పలబండ, జగరాజుపల్లి, పనుల ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భూ నష్టపరిహారం తీసుకొనుటకు కోరకు రైతుల వద్ద గల ఆధారములతో మరియు బ్యాంకు వివరాలతో రైతులకు నోటీసు అందజేయాలని తెలిపారు.అవార్డు ద్వారా లబ్ధి పొంది రైతు పేరు,సర్వే నెంబర్,విస్తీర్ణం మొత్తం రిమార్కుల జాబితాను సిద్ధం చేయాలని నివేదికలు సిద్ధం చేసుకొవాలని అధికారులను నివేదికలు సిద్ధం చేసుకొవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా నష్టపరిహారం అందని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు,వారికి వెంటనే నష్టపరిహారం అందజేస్తామని మీ వద్ద ఉన్న భూ రికార్డుల మూలంగా తమకు సమాచారం అందించాలని తెలిపారు.అనంతరం ఒడిసి మండలంలోని గాజుకుంటపల్లి నందు జాతీయ రహదారుల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విలువలకు పాతరేసి..

# ధనార్జనకు దారులేసి..!

**- వైద్యులది కాసులపై ధ్యాస..రోగులది కనిపించని ఘోష**

**- ప్రయివేటు ఆసుపత్రుల తీరుతో పేదల అవస్థలు**



**తాడిపత్రి, జూన్ 25, ప్రభాతవార్త**

అర్హులైన వైద్యులు అందుబాటులో లేకున్నా ధనార్జనే ధ్యేయంగా కొందరు ఆసుపత్రులు ఏర్పాటు చేసి, అమాయకుల జేబులు గుల్ల చేస్తున్నారు. డబ్బులు పోయినా ప్రాణాలైనా దక్కుతున్నాయా అంటే అదీ లేదు. ఇష్టారాజ్యంగా పరీక్షలు చేస్తూ అధికంగా సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. జిల్లాలో ప్రయివేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, బ్లడ్‌బ్యాంకులు కలుపుకొని మొత్తం 184 వరకు ఉన్నాయి. తాడిపత్రిలో ఇవి 21 వరకు ఉన్నాయి. అయితే వీటిలో చాలా వరకు వైద్యశాఖ నిబంధనల మేరకు నిర్వహించడం లేదని వైద్యశాఖ అధికారులకు కూడా తెలుసనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో స్త్రీ వైద్య నిపుణులు మాత్రమే మహిళలకు, గర్భిణులకు ప్రసూతి సేవలు అందించాలి. కాని పిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజిషియన్లు తదితర వైద్యులు కూడా గర్భిణులకు ప్రసూతి వైద్య సేవలు అందిస్తున్నారు. ఇది పూర్తిగా వైద్యశాఖ నిబంధనలకు విరుద్ధం. అయినప్పటికీ కొనసాగిస్తున్నారు. ఇలాంటి చోట ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత కుటుంబీకులకు కొంత సాయం అందించి చేతులు దులుపు కుంటున్నారు. ఉన్నతాధికారులు సదరు సేవలను తప్పుపడుతున్న అధికారులు ఎంబీబీఎస్ ఆపై చదువుల పేరిట నర్సింగ్ హోమ్‌లు నిర్వహించే వారిపై చర్యలకు వెనుకంజ వేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో ఇలాంటి వైద్య సంబంధిత నిర్లక్ష్యాలు కోకొల్లలు.

## ఆసుపత్రులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

### కొన్ని ప్రయివేటు ఆసుపత్రుల తీరిది..!

::తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన ఓ టీవీ టెక్నీషియన్ వెన్నులో నొప్పిగా ఉందని అనంతపురంలోని ఓ ప్రయివేటు వైద్యున్ని సంప్రదించాడు. అన్ని వైద్య పరీక్షలు చేసిన తర్వాత క్షయవ్యాధి సంక్రమించిందని ఏడాదిన్నర పాటు ఆ వైద్యుడు చికిత్స అందించాడు. సాధారణంగా ఆరు నెలల పాటు చికిత్స పొందితే క్షయవ్యాధి తగ్గుముఖం పడుతుందంటారు. కానీ ఆ టెక్నీషియన్‌కు ఏడాదిన్నర దాటినా ఏ మాత్రం తగ్గుముఖం పట్టకపోగా ఇంకా ఎక్కువైంది. దీంతో బెంగుళూరుకు వెళ్లి మరోసారి వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. అక్కడ అతనికి అది కేన్సర్ వ్యాధిగా నిర్ధారణై స్థాయి మించిపోయిందని తేలింది.వెన్నునొప్పి వచ్చిన కొద్దిరోజులకే కచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరిగింటే కేన్సర్ వ్యాధి స్థాయి తక్కువలోనే చికిత్స పొందేవాడినని భవిష్యత్తును తలచుకొని ఆ టెక్నీషియన్ కుమిలిపోతున్నాడు. అతని కుటుంబ సభ్యులు సదరు వైద్యున్ని ఆవేదనతో దూషించినా తప్పు జరిగిందని ఒప్పుకోవడం మినహా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఆ వైద్యుడు జిల్లాలోని ఓ రాజకీయ నాయకుని బంధువు కావడంతో న్యాయ పోరాటం చేయలేక బాధితులు నిస్సహాయంగా కుమిలిపోతున్నారు.

::తాడిపత్రి పట్టణంలోని ఓ ఆసుపత్రిలో తమ బంధువులు చికిత్స పొందుతుండగా చూడటానికి వెళ్లిన ఓ గోల్డ్‌స్మిత్ ఆసుపత్రిలోని లిఫ్ట్ ద్వారా కిందికి దిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఉన్నఫలంగా లిఫ్ట్ ఒకేసారి కిందికి వచ్చి పడటంతో తనకు మోకాలు చిప్ప పక్కకు జారిపోయి తీవ్ర గాయమైందని, లిఫ్ట్ లోపంతోనే ఇలా జరిగిందని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. సదరు ఆసుపత్రి యాజమాన్యం బాధితునికి కొంతమేర నగదు ముట్టచెప్పి చేతులు దులుపుకోవాలనుకున్నప్పటికీ బాధితుడు తలొగ్గక న్యాయ పోరాటం చేస్తున్నాడు. ఆ గాయం నుంచి బాధితుడు నేటికీ కోలుకోకపోవడం గమనార్హం.

::తాడిపత్రి నియోజకవర్గంలో అనుమతి పొందిన ప్రయివేటు ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, రక్తనిల్వ కేంద్రాలు కలిపి 21 వరకు ఉండగా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నవి వేళ్లమీద లెక్కపెట్టొచ్చని కొందరు వైద్యాధికారులే చర్చించుకోవడం విశేషం. యాడికి మండల కేంద్రంలో నడుపుతున్న ప్రయివేటు ఆసుపత్రుల్లో రెండింటికి తమ అనుమతులు లేవని వైద్యాధికారులే చెబుతున్నారు. అయినా వైద్యసేవల పేరుతో సొమ్ము చేసుకుంటున్నారు. వైద్యం చేస్తున్న వ్యక్తి చదువు ఏమిటనే దాన్ని సైతం అధికారులు పట్టించుకోవడం లేదు. ఆర్‌ఎంపీలు, పీఎంపీల

### నిబంధనలు బేఖాతరు..!

జిల్లాలో అనుమతిలేని ఆసుపత్రులు ఎన్ని..అనుమతున్న ఆసుపత్రుల్లో ఉన్న మౌలిక వసతులేంటి అనే వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. ప్రయివేటు వైద్యులు, కొందరు వైద్యశాఖ అధికారుల మధ్య స్నేహపూర్వక ఒప్పందం ఉండటంతో తరచూ నిర్వహించే తనిఖీల వ్యవహారం నామమాత్రంగా మారింది. వైద్యం పేరిట రోగుల నుంచి రూ. లక్షలు వసూలు చేస్తున్న విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం వైద్య కోర్సుల్లో డిగ్రీలు కలిగినవారు క్లినిక్‌లు ఏర్పాటు చేసుకొని వైద్యం చేయాలి. క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్టు కింద క్లినిక్‌లు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అయితే చాలా మంది నిబంధనలు బేఖాతరు చేస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లోని కొందరు వైద్యులు కాసులపై ధ్యాసతో రోగుల ఘోషను పట్టించుకోవడం లేదని కొందరు మానవతావాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు ప్రయివేటు ఆసుపత్రుల తీరును కట్టడిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# దుర్గంలో దుర్గంధం..

**- ఇబ్బందుల్లో మేడా వీధి ప్రజలు - పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు**





మేడా వీధిలో దర్శనమిస్తున్న మురికి గుంటలు, రోడ్లపై ప్రవహిస్తున్న మురికి నీరు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని మెడ వీధిలో మురికి గుంటలు రోడ్లపై మురికి నీరు ప్రవహజంచడంతో ఆ వీధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మేడా వీధిలో మురికి నీరు రోడ్లపైకి రావడంతో అటు ఇటు వెళ్లే వారికి దుర్గంధం దుర్వాసన రావడంతో ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి నెలకొంది. ఆ వీధిలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం మున్సిపాలిటీ వారు అక్కడికి వచ్చి మరమ్మత్తులు చేసిన పాపాన పోలేదని ఆ వీధి ప్రజలు వాపోతున్నారు. రోడ్లపై మురికి నీరు మురికి గుంతలతో ఆ వీధి ప్రజలు అనేక రోగాల భారిన పడకుండా మున్సిపాలిటీ అధికారులు స్పందించి అక్కడ నెలకొన్న మురికి నీరు రోడ్లపై రాకుండా చూడాలని మెడ వీధి ప్రజలు కోరుతున్నారు. ఆ వీధిలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మున్సిపాలిటీ అధికారులు అటువైపు వెళ్లి చూసిన దాఖలాలు లేవని ఆ వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మేడా వీధిలో మురికి గుంటలు రోడ్లపై ప్రవహించే మురికి నీరు రోడ్లపైకి రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవానలి ఆ వీధి ప్రజలు కోరుతున్నారు.

**ఎమ్మెల్యే చొరవతో మరమ్మత్తులు :**

కళ్యాణదుర్గం పట్టణంలోని మేడా వీధిలో రోడ్లపై ప్రవహిస్తున్న మురికినీరు గురించి మ ఏడా వీధి ప్రజలు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక 20వ వార్డు కౌన్సిలర్, రాధిక రాజగోపాల్ స్పందించి మురికి గుంటలను సుబ్రం చేయడం జరిగింది.

## యువరాజు పట్టాభిషేకానికి మకుటంలేని మహారాజు కృషి స్ఫూర్తిదాయకం

## ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిని సందర్శించి ఇంచార్జ్ డీఎంహెచ్‌ఓ

## జాతీయ రెడ్ క్రాస్ సంస్థ చైర్మెన్‌గా జిఎం శేఖర్

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

4 ➤


వార్త జాతీయ దినపత్రికకు

రిపోర్టర్స్ కావలెను

అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.

రాప్తాడు, పెద్దపప్పూరు, వజ్రకరూరు, బొమ్మనహాళ్, గుంతకల్ టౌన్, గార్లదిన్నె, నార్పల, సోమందేపల్లి, పెనుకొండ మరియు పరిగి.

: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.

వయస్సు 40 సం॥ల లోపు

ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 27-06-2024న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు

వార్త ప్రాంతీయ కార్యాలయం

డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.

: బ్యూరో : 9848997171

: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

02ATP27_02ATP27.qxd 25-06-2024 PM 09:53 Page 1



## దుర్గం నియోజకరవ్గం అభివృద్ధికి పెద్ద పీట వేయండి...

### - డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌ను కోరిన జనసేన రాయదుర్గం ఇన్‌చార్జ్ కర్రే మంజునాథగౌడ్



డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన దుర్గం జనసేన ఇన్‌చార్జ్ కర్రేగౌడ మంజునాథ్‌గౌడ్

**రాయదుర్గం, జూన్ 25 ప్రభాతవార్త:** రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద పీట వేసేలా అధిక నిధులు మంజూరు చేయాలని ఏపి డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌ను రాయదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మంజునాథ్‌గౌడ్ కోరారు. ఏపిలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌ను ఆయన మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించాలని మంజునాథ్‌గౌడ్ కోరారు. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి చర్చించి వాటికి పరిష్కారాలను త్వరలోనే మన కూటమి ప్రభుత్వంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## రెండు రోజులుగా వివాహిత నగ్నంగా తిరుగుతున్న పట్టించుకునే వారే లేరా...

### మహిళా రక్షణ అధికారులు ఏమయినట్లు.... ట్రాన్స్ జెండర్లకు ఉన్నసేవా దృక్పథం....

**కణేకల్లు, జూన్ 25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఒక 25ఏళ్ల వివాహిత మతిస్థిమితంతో బట్టలు లేకుండా తిరుగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోయారు. సోమవారం రాత్రి ఉరవకొండ రోడ్డు నందు ఆ మహిళ బట్టలు చించుకొని బజారున పోతుంటే యువకులు ప్రజలు పెద్ద ఎత్తున చూస్తూ ఉన్నారే తప్ప ఎవరు సాయం చేయలేకపోయారు. కానీ ఆ కాలనీలోనే నివసిస్తున్న ట్రాన్స్ జెండర్స్ ఉల్లిగమ్మ అవ్వలు ఈ విషయం తెలుసుకొని తమ నైటిని తీసుకొని వచ్చి ఆ మహిళకు వేశారు. ఉల్లిగమ్మ వాళ్లకు ఉన్నంత దయాదాక్షణం సామాన్య ప్రజలకు లేకుండా పోయిందేమి మహిళా రక్షణ కోసం మహిళల కోసం ఎన్నో చట్టాలు అధికారులు ఉన్న స్థానిక సీడీపీఓ దృష్టికి అంగన్వాడీ కార్యకర్తలు గానీ, ఆయాలు గానీ ఎందుకు తీసుకుపోవడం లేదో అర్థం కావడం లేదు. మంగళవారం రామనగర్ ఇందిరమ్మ కాలనీ నందు అదే వివాహిత బట్టలు లేకుండా తిరుగుతుండడంతో స్థానికులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి ఆ మహిళను జిల్లా పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స చేసి కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఎంతైనా ఉంది. అధికారులు స్పందించి ఆ మహిళకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## లెట్రిన్ గుంతలోని నీళ్లు బస్టాండ్ ఆవరణలోకి ఇలా అయితే విష జ్వరాలు ప్రభలవా...

### - కలెక్టర్ మాటలు భేఖాతరు....

**కణేకల్లు, జూన్ 25 ప్రభాతవార్త:**



బస్టాండ్ ఆవరణంలోకి వదులుతున్న నీళ్లు

కణేకల్లు ఆర్టీసి బస్టాండ్‌లో ప్రజల ప్రాణాలతో చెలగా టం. సీజనల్ వ్యాధులు విజృంభి స్తూ అతిసార వ్యాధి కేసులు అనంత జిల్లాలో క్రమంగా పెరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఇటీవలే కణేకల్లు పర్యటనలో ఆర్టీసి మరుగుదొడ్లు బహిరంగ విసర్జన పై కన్నెర్రజేసిన తిరిగి కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేసి మంగళవారం ఆర్టీసి బస్టాండ్‌లో మలమూత్ర విసర్జన మురుగు నీరు సిబ్బంది ఆవరణంలో వధులుతున్నారు. ప్రయాణికులు, ప్రజలు ఆర్టీసి చర్యపై మండిపడుతున్నారు. ఆర్టీసి అధికారులకు అదాయంపై ఉన్న శ్రద్ధ బస్టాండులో మౌళిక సదుపాయాలు కల్పించడంలో లేదు. ఎందుకని ప్రజలు లెట్రిన్ గుంతలోని నీళ్ల బస్టాండ్ ఆవరణలోకి తోడవడం వలన విష జ్వరాలు అవకాశముంది. జిల్లా అధికారులు ఈఘటనపై స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## తాండాలో ఘనంగా చెట్ల దేవర



చెట్ల దేవర నిర్వహిస్తున్న గ్రామస్థులు

**రాయదుర్గం రూరల్, జూన్ 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లాపురం తాండాలో మంగళవారం గిరిజనులు చెట్ల దేవరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్థులంతా సామూహికంగా గుమ్మిగూడి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మంగలహారుతులు అందించారు. అనంతరం భక్తాదులందరికి తీర్థప్రసాదం అందించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు సేవ్యానాయక్, జంపానాయక్, పూజారి శంకరనాయక్, లక్ష్మానాయక్, మాంతేష్‌నాయక్, రామానాయక్ తదితర గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర గోకుళ్ మిషన్ ఉచిత గర్భకోశ నివారణ చర్యలు

**బెలుగుప్ప, జూన్ 25 ప్రభాతవార్త**



ఉచితంగా వ్యాక్సిన్‌లు, మందు బిల్లలుపంపిణీ చేస్తున్న పశువైద్యాధికారులు

మండలపరిధిలోని గంగవరం గ్రామంలో పశువైద్య కార్యాలయం లో జిల్లా పశువైద్యశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధిని వారణ చర్యలు నివారించడానికి వచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాపశువైద్య శాఖ అధికారి మాట్లాడుతూ.. పశువులకు ఉచితంగా వ్యాక్సిన్లు మందు బిల్లలను 99 శాతం రాయితీతో ఇస్తామని తెలిపారు. అందులో భాగంగా రైతులకు గడ్డి జొన్నమొక్కలను పెంపొదించడానికి విత్తనాలను 80శాతం సబ్సిడితో రైతులకు అందిస్తామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు యమకపుడి, విటమిన్ ఇంజిక్షన్లు, మినరల్ ఇంజక్షన్‌లు ఉచితంగా వేశారు. పశువులు ఎదకు రావడానికి ఉచితంగా అందజేస్తామని తెలిపారు. అనంతరం ఉరవకొండ ఉప సంచాలకులకు వెంకటేశం మాట్లాడుతూ.. పశువులకు వీర్యం సబ్సిడితో అందిస్తామని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప పశువైద్యాధికారి రమేష్, వెటర్నరీకి చెందిన అధికారులు అశోక్, సాయి, శంకర్‌నాయక్, పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు అబ్దుల్‌వహాబ్ మృతి

**గుంతకల్లు, జూన్ 25 ప్రభాతవార్త**




మృతి చెందిన అబ్దుల్‌వహాబ్ (ఫైల్‌ఫోటో)

సిపిఐ సీనియర్ నాయకులు అబ్దుల్‌వహాబ్ (69) పట్టణంలోని ఆయన స్వగృహంలో మంగళవారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతుండేవారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. పార్టీలో సుదీర్ఘకాలంగా ఆయన పనిచేశారు. రాష్ట్ర నాయకునిగా ప్రధానంగా ఏఐటియుసిలో కార్మికుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు చేశారు. ఆయన మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, రైతు సంఘం నాయకులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, నాయకులు ఎస్ఎండి గౌస్‌లు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలలో పుస్తకాల గదిని సీజ్ చేసిన ఎంఇఒ

**గుంతకల్లు, జూన్ 25 ప్రభాతవార్త**



పుస్తకాల గదిని సీజ్ చేస్తున్న ఎంఇఒ

పట్టణంలోని విజ్ఞాన పాఠశాలలో అక్రమంగా పుస్తకాలను నిల్వ వుంచిన గదిని ఎంఇఒ మస్తాన్‌రావు మంగళవారం సీజ్ చేశారు. విద్యార్థి సంఘం నాయకుల ఫిర్యాదు మేరకు ఎంఇఒ పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలలో పుస్తకాలు అక్రమంగా విక్రయిస్తున్నారని తెలుసుకుని పుస్తకాల గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పట్టణంలోని ఏ ప్రైవేటు పాఠశాలలోనైనా పుస్తకాలు విక్రయించినా, అక్రమంగా నిల్వ వుంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కడుపునొప్పి తాళలేక వివాహిన ఆత్మహత్య



మృతి చెందిన చైత్ర

**బ్రహ్మసముద్రం జూలై 25ప్రభాతవార్త,** మండలంలోని పడమటికోడిపల్లి పంచాయితీ బొబ్బర్లపల్లి గ్రామంలో యం చైత్ర(27) కడుపునొప్పి తాళలేక తన ఇంటిలోనే చున్నీతో అత్మహత్య చేసుకొంది. యస్ఐ పరశురాముడు వివరాల మేరకు గత కోద్దికాలంగా కడుపు నొప్పితో భాదపడుతున్న చైత్ర మంగళవారం భర్త కూలిపనికి వెళ్ళాక కడుపునోప్పి ఎక్కువకావడంతో తన ఇంటిలోనే ప్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొన్న తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు తెలిపారు. ఈమెకు ఒక పాపవుందని తెలిపారు.

## విరేచనాలవల్ల జరిగే ప్రమాదాలను అరికట్టండి డాక్టర్ రాజేష్‌కుమార్

**బ్రహ్మసముద్రం జూన్ 25 ప్రభాతవార్త,**



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్

విరేచనాలవలన ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రాజేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమికఆరోగ్యకేంద్రంలో మంగళవారం డాక్టర్ రాజేష్‌కుమార్ ఏయన్‌యంలు, అశావర్కర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో డయేరియా నిర్మూలన మాసోత్సవాలు జూలై 1 నుండి 31 వరకు నిర్వహించి ప్రజలు డయేరియానుండి ప్రజలకు జాగ్రత్తలు అధిక విరేచనాల వలన ప్రాణనష్టం జరగకుండా చూడాలని అన్నారు. గ్రామాలలో వర్షాకాలం కాబట్టి మురుగునీరు నాలిచిన చోట బ్లీచింగ్ వేయించి శుభ్రం చేయించాలని వాటర్ ట్యాంకులలో తగినమోతాదులో బ్లీచింగ్ వేయించి ట్యాంక్ శుభ్రం చేయించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది, అశావర్కర్‌లు, ఎయన్‌యంలు పాల్గొన్నారు.

## ముగిసిన అవధూత ఎరితాత ఆరాధనోత్సవాలు

**బెలుగుప్ప, జూన్ 25 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో మూడు రోజుల నుంచి అవధూత శ్రీశ్రీ ఎరితాత ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ మంగళవారం ఎరితాత దేవాలయానికి వివిధ గ్రాఅమల నుంచి వచ్చిన భక్తాదులంతా మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన వారికి ఆలయంవారు తీర్థప్రసాదాలు అందజేశారు. అందులో భాగంగా ఉట్ల తేరునుచూడటానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తిలకించారు. అనంతరం ఉట్లతేరుపై ఉన్న వ్యక్తి అక్కడ నుంచి కిందికి తూకాడు. అతనికి ప్రథమ బహుమతి అందజేశారు. రాత్రి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



ఉట్ల తేరు ఎక్కుతున్న వ్యక్తులు

## విజయోత్సవ సభను విజయవంతం చేయండి

**అగళి, జూన్ 25 ప్రభాతవార్త** మడకశిర ఎమ్మెల్యేగా ఎంఎస్.రాజు విజయం సాధించి ప్రమాణోత్సవం అనంతరం మొదటి సారిగా మడకశిరకు విచ్చేయుచున్న సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం రోజు మడకశిర పట్టణంలో విజయోత్సవ ర్యాలీ సభను నిర్వహిస్తున్నట్లు జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీ మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. విజయోత్సవ సభకు మండలం నుంచి అధిక శాతం మంది నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం - డాక్టర్ ఖాదర్

**చెన్నేకొత్తపల్లి, జూన్ 25 ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులపై అవగాహన నిర్వహిస్తున్న దృశ్యం

ప్రకృతిలో, వాతావ రణ మార్పుల కారణం గా, వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడాపురం ప్రభుత్వ యునాని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఖాదర్ అన్నారు. మంగళవారం స్థానిక, మ ఏడాపురం గ్రామంలో గల ద ళి త వా డ లో ని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలను తొలగించుకోవాలని పరిసరాల చుట్టూ వీధులలో సున్నపు పొడి బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలని, వీధులలో మురుగు నీటిది తొలగించుకోవాలి ఎక్కువ రోజులు నీరు నిలుపు కుంటే ఆ నీటిలో దోమలు నిలువ ఉంటాయని తద్వారా జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లి పరీక్షలు చేయించుకుని వైద్య సేవలు పొందాలన్నారు.

## ఇద్దరు హోంగార్డులు పదవీ విరమణ



పదవీ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

**పావగడ, జూన్ 25 ప్రభాతవార్త** పావగడ తాలూకా శాఖకు సంబంధించిన జి.అశ్వత్‌కుమార్, మహ్మద్ బుడేన్‌లు మంగళవారం పదవీ విరమణ పొందారు. వీరిని పావగడ శాఖ నుంచి సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పావగడ తాలూకా శాఖ అధికారి రాజేష్, యస్, సెక్షన్ లీడర్ వెంకటేష్, ధనుంజయ్య, కరియణ్ణ, పి.ఎ.పాతప్ప, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియా ప్రబలకుండా జాగ్రత్తలు పాటించండి

### -మోపిడిలో పర్యటించిన ఈఓఆర్డీ, రాకెట్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది





మోపిడి గ్రామంలో నీటి నిలువ ప్రదేశంలో ద్రావణాన్ని పిచికారి చేయిస్తున్న ఈఓఆర్డీ పి.చంద్రమౌళి, నీటి ట్యాంకులో వస్తున్న నీటిని పరిశీలిస్తున్న ఈఓఆర్డీ సిబ్బంది

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త** గ్రామంలో డయేరియా ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఈఓఆర్డీ పి.చంద్రమౌళి సూచించారు. 'వార్త' దినపత్రిలో 'ఉరవకొండ ప్రాంతంలో అధికమవుతున్న డయేరియా..!' అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో ఆయన రాకెట్ల పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి మోపిడి గ్రామంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన ఈఓఆర్డీ బృందం తాగునీటి సరఫరా వ్యవస్థ, పైప్‌లైన్లు సిస్టం ట్యాంకులు, ఓహెచ్‌ఎస్ఆర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంను శుభ్రం చేయించారు. గ్రామంలో మురికినీరు నిల్ల ఉన్నచోట దోమలు, ఈగల నివారణకు ద్రావణాన్ని పిచికారి చేయించారు. డయేరియాతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన రోగులను పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ పి.చంద్రమౌళి మాట్లాడుతూ కలుషిత నీటిని సేవించవద్దని తాగునీటి కాచి చల్లారిన తరువాత సేవించాలని, వ్యక్తిగత శు భ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి రమణకుమార్, ఏఎన్ఎం అనూష, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాంపల్లి చిన్నతండాలో భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ

### -సీతలాభవాని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు

### -వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థనలు



వెంకటాంపల్లి చిన్నతండా గ్రామంలో బోనాలతో ప్రదర్శనగా వెళుతున్న చిన్నారులు, పెద్దలు

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త** వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి చిన్నతండా గ్రామంలో మంగళవారం బంజారాల సాంప్రదాయ పండుగ సీత్లా భక్తిశ్రద్ధల నడుమ కొనసాగింది. గ్రామంలోని మహిళలు, ఆడపిల్లలు బోనాలను తలపై పెట్టుకొని ఊరేగింపుగా గ్రామంలోని సీతలాభవాని అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పశువులు బాగుండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. ప్రతి ఏడాది ఈ పండుగను బంజారాలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించడం ఆనవాయితీ వస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మనాయక్, నంగరేర్ నాయక్, కీము నాయక్, దావ్ మల్లేష్ నాయక్, కర్బరి భద్రు నాయక్, దర్గా నాయక్, క్రిష్ణనాయక్, గోపినాయక్, హనుమంతునాయక్, రాజునాయక్, బంజారాలు వందలాదిగా పాల్గొన్నారు.



సీతలాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

## ఘనంగా రాయల్ రంగా జన్మదిన వేడుకలు

**గుంతకల్లు, జూన్ 25 ప్రభాతవార్త**



రాయల్ రంగాకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

పలు సేవా కార్యక్రమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్న రాయల్ రంగా జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వేడుకకు హాజరై రంగాకు కేక్ తినిపించి అభినందించారు. ప్రభుత్వాసుపత్రిలో పలువురు మిత్రులు రక్తదానం చేసి రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే పలుచోట్ల మొక్కలు నాటారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో పాటు తన మిత్రులకు రాయల్ రంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన వాసగిరి మణికంఠ



ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో వాసగిరి మణికంఠ

**గుంతకల్లు, జూన్ 25 ప్రభాతవార్త** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యులు వాసగిరి మణికంఠ మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిశారు. నియోజకవర్గం సమస్యలతో పాటు ఎన్‌డిఎ కూటమి గెలుపుకు కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించాని ఉపముఖ్యమంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. ఈ విషయాలపై ఉపముఖ్యమంత్రి సాలనుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## లబ్దిదారులకు రేషన్ అందించాలి

**గుత్తి, జూన్ 25 ప్రభాతవార్త**



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

రేషన్‌కార్డు కలిగిన ప్రతి లబ్దిదారునికి నిత్యావసరసరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దార్ భారతి సూచించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం డీలర్లు, ఎండియులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖచ్చితమైన తూకాలతో నిత్యావసరవస్తువులను సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిఎస్‌డిటి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

**గుత్తి, జూన్ 25 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ ఎస్‌లోని పలు ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్దంగా విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మంగళవారం ఎఎస్ ఎఫ్ఐ నాయకులు తహశీల్దార్ భారతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ పుస్తకాల రూపేనా అధికంగా ధరలు పెంచి అమ్ముతున్నారని ట్యూషన్ల పేరుతో అక్రమంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్, చిన్నా, నరసింహ, అలీ, మనోహర్, రాము, దేవా, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను ఉచితంగానే తోలుకోండి ఇష్టారాజ్యంగా కాదు

### - ఇండెంట్ తీసుకుని అవసరం మేరకు ఇసుకను తీసుకెళ్లండి

**అగళి, జూన్ 25 ప్రభాతవార్త** గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో ఇసుక కోసం జనం ఇక్కట్లు పడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుకను తోలుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పడంతో సువర్ణ ముఖి నది నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లను పెట్టి ఇష్టా రాజ్యంగా అవసరం ఉన్నా లేకున్నా తోలుకోవడం ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇళ్లు నిర్మించుకునేవారు, మరుగుదొడ్లు నిర్మించుకనే వారికి అవసరం మేరకు ఇండెంట్లు పొంది ఇసుకను తీసుకెళ్లాలంటున్నారు. గత వారం రోజులుగా యదేచ్చగా సువర్ణ ముఖి నది నుంచి రోజు 30-40 ట్రాక్టర్లలో ఇసుకను తోడారు. ఇసుకను ఇళ్ల వద్ద ఉంచుకోకుండా అవసరం ఉన్నవారికి ఆయా పంచాయితీలోని ఆయా గ్రామంలోని ట్రాక్టర్లు ఉన్నవారు అధికారులతో ఇండెంట్లు తీసుకుని ఇసుకను తీసుకుపోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అగళి మండలంలో ఏడు కిలోమీటర్ల వరకు సువర్ణముఖి నది విస్తరించి ఉంది. ఎగువప్రాంతంలో వర్షం కురవడం మూలంగా పై నుంచి ఇసుక సువర్ణముఖికి చేరి ప్రస్తుతం భర్తీగా ఉంది. గత 15-20 ఏళ్ల క్రితం ఒక దోసెడు ఇసుక లేకుండా ఇసుక అక్రమ రవాణా దారులు అప్పుడు ఇసుకను తోలారు. ప్రస్తుతం భవన కార్మికులకు, కూలీలకు ఇళ్లు నిర్మించుకునేవారికి, మరుగుదొడ్లు కట్టుకునే వారికి ప్రభుత్వ పనులకు ఇసుక తప్పని సరి కావున ఏ పనులకు ఎంత ఇసుక అవసరమో అంతే తోలుకుంటే బాగుంటుందని, ప్రభుత్వం ఉచితంగా ఇసుకను తోలుకొమ్మని అవకాశం ఇచ్చిందని, యదేచ్ఛగా ఇసుకను తోలడం మానుకోవాలని మండల ప్రజలు అంటున్నారు. పద్దతి ప్రకారం అవసరమైన మేరకు ఇసుకను తీసుకుపోవాలని మండలంలోని ప్రజలు ఇల్లు న ఇర్మిస్తున్న వారికి తప్పనిసరిగా ఇసుకను ఇవ్వాలని పద్దతి ప్రకారం తీసుకుపోవాలని మండల ప్రజలు అంటున్నారు.

## సిద్దారెడ్డికు నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ యువనేత వై.భీమరెడ్డి

### -కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్పు

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త** అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామానికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కురుబ సిద్దారెడ్డికు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువనేత వై.భీమరెడ్డి నివాళులర్పించారు. ఉదయం కౌకుంట్లగ్రామానికి వెళ్లిన వై.భీమరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిబద్ధత కల్గిన మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ముష్టూరు ఎర్రిస్వామి, కౌకుంట్ల రామాంజినేయులు తదితరులు ఉన్నారు.



సిద్దారెడ్డి మృతదేహంవద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ యువనేత వై.భీమరెడ్డి

03ATP25_03ATP25.qxd 25-06-2024 PM 09:53 Page 1



## నిబద్ధత కలిగిన ఉద్యోగిని కోల్పోయాం

- మల్లికార్జున మరణం బాధాకరం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



జడ్పి ఉద్యోగి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, జూన్ 25 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఒక మంచి ఉద్యోగిని, నిబద్ధత కలిగిన ఒక మంచి ఉద్యోగిని కోల్పోవడం బాధాకరంగా ఉందని, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ విచారం వ్యక్తం చేశారు. జడ్పి ఉద్యోగి మల్లికార్జున మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబీకులను పరామర్శించి అధైర్య పడవద్దని అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గతంలో జరిగిన తీరును వారి కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. మల్లికార్జున గతంలో జడ్పి సిఇఓ సిసిఓగా పని చేయగా ప్రస్తుతం బత్తలపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం రాత్రి కొంత అస్వస్థతకు గురికాగా మంగళవారం తెల్లవారు జామున వాకింగ్‌కు వెళ్లేందుకు సిద్ధమై, గుండెలో నొప్పి ఉందంటూ భార్యకు చెప్పి ఆమె ఒడిలో పడుకుని భార్య ఒడిలోనే తుది శ్వాస విడిచినట్లు కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. మల్లికార్జున ఎక్కడ విధులు నిర్వర్తించినా ఉద్యోగులందరితో సన్నిహితంగా కలుపుగోలుగా ఉంటూ మృదు స్వభావిగా మంచి పేరు తెచ్చుకున్నారని తోటి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సమర్థవంతమైన మంచి సన్నిహితుడుని కోల్పోయామని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పి చైర్మన్‌తోపాటు అనంతపురం రూరల్ జడ్పిటిసి జూటూరు చంద్ర, పలువురు జడ్పి ఉద్యోగులు, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## డయేరియాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు

- డిఎల్‌పిఓ సుమన జయంతి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ సుమన జయంతి

**శింగనమల, జూన్ 25 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా డయేరియాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిఎల్‌పిఓ సుమన జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అతిసార వ్యాధి నియంత్రణ, నిర్మూలనకు అవగాహన కల్పించేందుకు ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిఎల్‌పిఓ సుమన

డిఎల్‌పిఓ సుమన జయంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కడైనా డయేరియా కేసులు వస్తే తక్షణమే చికిత్స అందించాలని గ్రామాలలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ చేపట్టాలని ఎక్కడా చెత్త రోడ్డుపై వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి పైప్‌లైన్‌లపై చెత్త వేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు హ్యాండ్ వాష్ చేసుకోవాలని సూచించారు. నీటిని తాగేటప్పుడు వేడి చేసి చల్లార్చి తాగాలని, ఈ అంశాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని తెలిపారు. చెత్త సేకరణ, తొలగింపు కచ్చితంగా చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్‌నాయక్, ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ నరసింహరాజు, గంగాధర్, మండల వ్యాప్తంగా పని చేస్తున్న ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మండల కేంద్రంలోని పలు వీధుల్లో పర్యటించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## శిక్షణ తరగతులు జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 25 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ఆఫీస్ బరేర్స్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాబు మాట్లాడుతూ.. కాకినాడలో జులై 8, 9, 10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రమణయ్య, కుళ్లాయి స్వామి, జిల్లా కోశాధికారి హనుమంతు జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహా యాదవ్ వెంకట్‌నాయక్, ఆంజినేయులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డియస్సీ మోడల్ టెస్ట్, మెటీరియల్ పంపిణీ

**అనంతపురం న్యూటౌన్, జూన్ 25 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వాల్మీకి/బోయ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఒక సదావకాశం, ఇటీవల ప్రభుత్వం మెగా డియస్సీ నోటిఫికేషన్ విడుదల చేయబోతున్న దరిమిలా ఉపాధ్యాయ అర్హత (టెట్), ఉపాధ్యాయ నియామక (డిఎస్సీ) పరీక్షలకై సన్నద్ధమవుతున్న శిక్షణ పొందుతున్న వారికి ఉపయోగకరంగా టెట్+డిఎస్సీ మోడల్ గ్రాండ్ టెస్ట్ నిర్వహించి మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆర్‌సి.అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి ఎ.చైతన్యకుమార్, కోశాధికారి జి.పవన్‌కుమార్‌లు సంయుక్తంగా పత్రికా ప్రకటనను విడుదల చేశారు. గత విద్యా సంవత్సరం (2023-24)లో డియిడి, బిఇడి ఉత్తీర్ణత పొందిన వారికి కూడా అవకాశం కలదు. మోడల్ టెస్ట్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబర్చిన వారికి మ ఎటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుంది. కావున అర్హత, ఆసక్తి ఉన్న వారు జూన్ 30 లోగా వారికి వివరాలను ఫోన్ ద్వారా అందజేయాలని తెలిపారు. ఆర్.సి.అక్కులప్ప(అధ్యక్షులు), వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం, డోర్ నెంబర్ 28-787, సంఘమేష్ నగర్, అనంతపురం. సంబంధిత ధృవీకరణ పత్రాలను (డిఇడి, బిఇడి, టెట్, కుల ధృవీకరణ తదితర జిరాక్స్ కాపీలను మీ ఫోన్ నెంబరుతో సహా తప్పక వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు. ఇతర వివరాలకు 9440774519, 8309090406లను సంప్రదించాలని కోరారు.

## నిత్యావసర, కూరగాయల ధరలను తగ్గించాలి

- సిపిఎం నేతల డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నేతలు

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో**

ఆకాశాన్ని అందుతున్న నిత్యావసర సరుకుల ధరలను, కూరగాయ ధరలను తగ్గించాలని టవర్‌క్లాక్ దగ్గర సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో కూరగాయాలను మెడలో తగిఇలించుకొని వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. కూరగాయాలను నిత్యావసర ధరలను వేలాడదీసి సామాన్యులకు అందుబాటులో లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్న నిత్యవసర సరుకులు ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైనదని ఇది కార్పోరేటీకరణ ప్రభుత్వమని సరుకులు ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని ఇది కార్పోరేటీకరణ ప్రభుత్వమని పెట్టుబడుదారులకు ఊడిగం చేయడమే నరేంద్ర మోదీకి తెలుసని విమర్శించారు. కూరగాయ ధరలను చూస్తే రైతులు పంట పహ పండించినప్పుడు అమాంతంగా రేట్లు పడిపోయి తాము పండించిన పంటలను కొనేవారు లేక గిట్టుబాటు ధర లేక రోడ్లపై వేసి తమ నిరసన తెలియజేసిన ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు కొందరు కార్పోరేటర్లు నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని పంటలను పండించి అధిక ధరలకు అమ్ముకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్ల చేస్తున్నటువంటి మోసాలు అరికట్టలేక తెల్ల మొహం వేసుకుని చూస్తున్నారని తెలిపారు. రైతులను వ్యవసాయం నుంచి దూరం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా అన్యాయం చేస్తుందని చెప్పారు. రైతులు పంటలు పండించిన గిట్టుబాటు ధర రాదని నిర్ణయించుకొని రైతులు వ్యవసాయం నుంచి దూరం అవుతున్నారని కానీ కొందరు వ్యాపారులు అమాంతంగా రేట్లు పెంచి మళ్లీ రైతులకు ఆశ పుట్టిస్తున్నారని పాపం రైతులు మళ్లీ అప్పులు చేసి వ్యవసాయంలో నష్టపోతున్నారని విమర్శించారు. అందుకే రైతులు చెబుతున్న విధంగా ప్రతి పంటకు రేటును పంట పెట్టడానికి ముందే ప్రభుత్వం నిర్ణయించాలని ఆ విధంగా చేసినప్పుడు మాత్రమే రైతులకు, కొనుగోలుదారులకు లాభం కలుగుతుందని తెలిపారు. కానీ ప్రభుత్వాలు ఈ విధంగా చేయడానికి భయపడుతున్నాయని కారణం ఇవి కార్పోరేట్ల మీద, పెట్టుబడిదారుల మీద ఆధారపడి ఉన్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కోల్డ్ సోరేజ్, గోడౌన్‌లో వ్యాపారులు అక్రమంగా నిల్వ ఉంచిన నిత్యవసర సరుకులను బయటకు తీయాలని తెలిపారు. కూరగాయలను రైతు బజార్లలో ప్రభుత్వమే తక్కువ ధరలకు విక్రయించాలని కోరారు. బ్లాక్ మార్కెట్లలో అమ్ముతున్న వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నారగ నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్, వలీ, బాలకృష్ణ, మసూద్, శీనా, ఎర్రిస్వామి, నూరుల్లా, లక్ష్మినారాయణ, డేవిడ్, మురళీ, మహదేవ్ నగర వెంకట, ఇస్మాయిల్, మాబ్జి, లాలెమ్మ, గులాబ్, శంషాద్, పీరా, లక్ష్మినారాయణ, బాదుషా, మహేంద్ర, బేల్దారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి

- వివిధ విద్యా సంఘాల నాయకులు



నిరసన వ్యక్తం చేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 25 ప్రభాతవార్త**

కార్పోరేట్ విద్యా సంస్థలకు తొత్తుగా మారుతున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఆర్ఐఓ వెంకట రమణనాయక్‌ని వెంటనే సస్పెండ్ చేఆలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సురేష్, వివిఎన్ఐవి జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.. కరువుకు నిలయంగా ఉన్న అనంతపురంజిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థళ విద్య మాఫియా రోజురోజుకు పెరిగిపోతుంది. దానికి ప్రధాన నిదర్శనం జిల్లా వ్యాప్తంగా గతంలో ఉన్నటువంటి ఫీజుల కన్నా ఈ సంవత్సరం 50 శాతం ఫీజులు పెంచడం జరిగిందన్నారు. కళాశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు వేల రూపాయలకు విక్రయిస్తున్నారన్నారు. వీటిపై ఎన్నిసార్లు ఆర్ఐఓకు విన్నవించినా సరిగా స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు హనుమంతు, నరసింహా యాదవ్, అంజి, వెంకటరమణ నాయక్, ఉమా, వంశి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, శివా, చంద్ర, సోము, వీఎన్ఐవి నాయకులు లక్ష్మిపతినాయక్, విద్యార్థి నాయకులు హరీష్, ఆనంద్, బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిన కల్వర్టు-స్తంభించిన రాకపోకలు



వర్షానికి కుప్పకూలిన కల్వర్టు

**ఓబుళదేవరచెరువు, జూన్ 25, ప్రభాతవార్త**

ఇటీవల కురుసిన వర్షాలకు మండలంలోని కొండకమర్ల పంచాయితీ కొండతిమ్మయ్యగారిపల్లి వెళ్లే రహదారిపై నిర్మించిన కల్వర్టు కూలిపోయింది. దీంతో కొండతిమ్మయ్యగారిపల్లి, చిన్నపల్లి, చెరువుమునెప్పగారిపల్లి గ్రామాలకు వాహన రాకపోకలు పూర్తిగా స్థంబించిపోయాయి. అత్యవసర పరిస్థితి ఏర్పడితే నాలుగు చక్రాల వాహనం వెళ్లేందుకు కూడా వీలు లేకుండా రహదారి కూలిపోయిందని ప్రజలు వాపోతున్నారు. స్కూల్ బస్సులు గ్రామాల్లోకి రాకపోవడంతో విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ద్విచక్ర వానాలు ఉన్న వారిపరిస్థితి కాస్తమెరుగ్గా ఉన్నా లేని వారు తీవ్ర ఇబ్బందులకు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు పనులు కోసం భారీ వాహనాలు ఈ రహదారిపై వెళ్లడంతోనే బ్రిడ్జి దెబ్బతిందని ఇప్పుడు వర్షాలు కురువడంతో పూర్తిగా కుప్పకూలిపోందని గ్రామస్తులు తెలిపారు. కల్వర్టు కూలిపోయి 25 రోజులు అవుతున్నా ఎవరూ పట్టించుకోలేదని ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కల్వర్టును నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుంతకల్లు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన సుంకర రమేష్

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 25 ప్రభాతవార్త**



గుంతకల్లు ఎమ్మెల్యేను కలిసిన సుంకర రమేష్

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను మంగళవారం అనంతపురం కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుంకర రమేష్ మాట్లాడుతూ గుంతకల్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన గుమ్మనూరు జయరాంకు శుభాకాంక్షలు తెలియచేస్తూ అనంతపురం కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు మురళీధర్ నేతృత్వంలో బ్యాంకు సాధించిన అభివృద్ధి తీరును ఆయనకు వివరించారు. గతంలో బ్యాంకు చైర్మన్ మురళీధర్ హామీ మేరకు గుంతకల్లులో అనంతపురం అర్బన్ బ్యాంకు శాఖను ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నారని దీనికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. అర్బన్ బ్యాంకు సేవలు గుంతకల్లు వాసులకు కూడా ఎంతో అవసరమని నూతన బ్యాంకు ఏర్పాటు కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ నాయకులు రాయల్ రంగా, వంశీ, పణి, శివ, సాకే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి: జేసి అభిషేక్‌కుమార్



ఎంఎల్ఎస్ పాయింట్‌ను పరిశీలిస్తున్న జేసి

**ఓబుళదేవరచెరువు, జూన్ 25, ప్రభాతవార్త**

పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర వ్వహిస్తున్న హెచ్‌పిసిఎల్ పెట్రోల్ పంపులో వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని ఇనగలూరు వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు విషయమై మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక హెచ్‌పిసిఎల్ పెట్రోల్ పంపు, ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెట్రోల్ పంపు నిర్వహణ, గౌడన్ పరిసరాలను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. జేసి వెంట ఆర్డీఓ భాగ్యరేఖ, తహశీల్దార్ ఖాజాబీ, ఆర్ఐ నాగేంద్ర, సిఎస్‌డిటి రమాదేవి, డేటాఎంట్రీ ఆపరేటర్ లక్ష్మీపతి తదితరులు ఉన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతు జయప్రదం చేయండి

-మహాజన జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లం రాజు



అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**అమడగూరు, జూన్ 25 ప్రభాతవార్త**

వరంగల్‌లో జూలై 7వతేదీన నిర్వహించనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మహాజన జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లం రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇందుకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో లక్షలాది మంది మాదిగలతో జూలై 7వతేదీన వరంగల్‌లో మాదిగల ఆత్మగౌరవ కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్‌సి వర్గీకరణ జరిగితే మాదిగల జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. మాదిగలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో సుప్రీంకోర్టులో ఎస్‌సి వర్గీకరణపై విచారణ జరిగిందని త్వరలోనే ఎస్‌సి వర్గీకరణపై అంతిమ తీర్పు రాబోతుందన్నారు. తద్వారా రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణ అమలు కావడానికి వీలవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఎస్‌సి వర్గీకరణ చేయడానికి సిద్ధంగా వున్నారన్నారు. జిల్లాల వారిగా ఎస్‌సి వర్గీకరణ చేసి ఎస్‌సిల్లోని అన్ని కులాలకు సామాజిక న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చెప్పారన్నారు. బిజెపి సైద్ధాంతికంగా ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా వుందన్నారు. ఈ తరుణంలో మాదిగల ఆకాంక్ష మరింత బలంగా వినిపించేందుకు ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ సభ్యులు నరసింహులు, రవి, రామాంజులు, సురేష్, సోమశేఖర్, శీన, రాము, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మలేరియా వ్యతిరేక మాసోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

**యల్లనూరు, జూన్ 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ పి.శివసాయి ఆధ్వర్యంలో జాతీయ మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా వంచుకోవాలని తెలియచేశారు. నీరు నిల్వ వుండడం వల్ల దోమలు ప్రబలి విషజ్వరాలు వచ్చే అవకాశం వుందన్నారు. కావునా ఇంటి పరిసరాల్లో పాతటైర్లు, కుండీల్లో నీరు నిల్వ వుండకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు యల్లనూరులోని మురుగునీటి కుంటలు, డ్రైనేజీల్లో అబేట్ స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ హాజీవలి, సిహెచ్ఓ మధుకుమార్, ఎఎన్ఎం ప్రమీల, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏడిఏ సత్యనారాయణ



రైతులు వేసిన మొక్కజొన్నపంటలను పరిశీలిస్తున్న ఏడిఏ సత్యనారాయణ

**నల్లచెరువు, జూన్ 25, ప్రభాతవార్త:**

మండలంలో రైతులు వేసిన పంటలపై నల్లచెరువు మండల అగ్రికల్చర్ ఏఓ భారతి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి ఏడిఏ సత్యనారాయణ హాజరై కమ్మవారిపల్లి రహదారిలో రైతు రామాంజినేయులు వేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి పాటించవలసిన సంరక్షణ, చర్యలు రైతులకు సూచించారు. మండలంలో సుమారు 18 హెక్టార్ల మొక్కజొన్న పంటలను రైతులు వేయడంతో వాటి కత్తెర పురుగు ఎక్కువగా ఆశించి పంటను మొదట నుండి ఆకులను నష్టపరుస్తుందని, మూడవ దశలో లార్వాలు ఆకులలో ఉండి రంధ్రాలు పెట్టి తినడం వల్ల వీచుకున్న ఆకులలో వలస రంధ్రాలు ఏర్పడతాయన్నారు. సుడిలో ఆకులు పూర్తిగా కత్తిరించి వేస్తుందని, పురుగులు విసర్జించిన పసుపు పచ్చని ఆకులు సుడులలో గమనించవచ్చు నని, నివారణ చర్యలు గురించి రైతులకు వివరించి నివారణకు చర్యలు చేప ట్టారు. అదేవిధంగా సియం కిసాన్ రైతులకు కేంద్ర ప్రభుత్వ ఖాతాలో డబ్బులు పడేందుకు ఈకెవైసి ద్వారా రైతులకు సర్వే చేశారు. ఈ కార్య క్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ భాస్కర్‌నాయక్, సాజిద్ భాషా, రైతులు పాల్గొన్నారు.

## అతిసార నియంత్రణ మాసోత్సవాలు



అతిసారపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాడికి, జూన్ 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ డయేరియా, విరేచనాల వల్ల కలిగే దుష్ఫలితాల గురించి వైద్యసిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అతిసార వ్యాధి లక్షణాలు, వాటి వల్ల కలిగే ఇబ్బందులు, పరిణామాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఓఆర్ఎస్, జింక్ మాత్రలు 14 రోజులు వాడడం వల్ల అతిసార వ్యాధిని నియంత్రణ చేయడం సులభతరమవుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, దాని ప్రాముఖ్యత గురించి వైద్యాధికారులు శ్రీరామ్, పరమేశ్వర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా, పిహెచ్ఎస్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్, ఆరోగ్యసిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి - ఎంఆర్‌పిఎస్



మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, జూన్ 25 ప్రభాతవార్త**

జూలై 7వతేదీన వరంగల్‌లో నిర్వహించనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30 సంవత్సరాలు కావస్తున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని వరంగల్ వేదికగా ఆత్మగౌరవ కవాతును నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి యాడికి మండల ఉపకులాల వారు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం కో ఇన్‌చార్జ్ ఎంపి పుల్లయ్య, నరసింహులు, నారాయణస్వామి, టైలర్ పుల్లయ్య, ఆటో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పిద్దాం - ఎంఇఓ కాశెప్ప

**యాడికి, జూన్ 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ సమావేశ భవనంలో మంగళవారం ఎంపిడిఓ సావిత్రి, మండల విద్యాశాఖాధికారి కాశెప్పల ఆధ్వర్యంలో సచివాలయం ఉద్యోగులు, అంగన్‌వాడి కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బడి బయట పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థులకు తరగతి పుస్తకాలతో పాటు కిట్లను పంపిణీ చేయాలన్నారు. బడిబయట పిల్లలను ఆయా వయసుల వారిగా గుర్తించి సమాచారం అందించాలని, విద్యార్థులకు వివిధ ప్రోత్సాహకాలు అందించాలని తదితర వాటిపై విషదీకరించారు. విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియచేసి పాఠశాల ఆవశ్యకత గురించి వివరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు కాశెప్ప, ధనలక్ష్మి, ఇఓఆర్‌డి వెంకటేష్, వైద్యాధికారులు శ్రీరామ్, పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయులు చిన్న, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.


### పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా అనంతపురం జిల్లా, పుట్లూరు మండలం కందికాపుల గ్రామ కాపురస్తుడైన మా కక్షిదారుడు అంకిరెడ్డి వెంకటరామిరెడ్డి కుమారుడు శ్రీధర్‌రెడ్డి క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి విక్రయ దస్తావేజు నెంబరు 3844/2012 తేదీ 01-09-2012న కొని రిజిష్టరు పొందియున్నాడు. మా కక్షిదారుడు తన గ్రామం నుండి పుట్లూరులోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుకు వెలుతుండగా తనకు చెందిన పై తెలిపిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు పోయినది. వెతికినా కానరానందున మా కక్షిదారుడు పుట్లూరు పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేసియున్నాడు. కావున ఎవరికైనా క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి కానీ, పై తెల్పిన విక్రయ దస్తావేజు గురించి గానీ ఆక్షేపణలున్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజుల లోపల మాకు తెలియచేయవలసినది.

**షెడ్యూలు**

రంగారెడ్డి ఆర్.డి., మేడ్చల్ ఎస్.ఆర్.డి. రాజ బొల్లారం గ్రామ పంచాయతీ, రాజ బొల్లారం గ్రామ పొలంలో చేరిన భూమి

| వ.నెం. | సర్వే నెం | విస్తీర్ణం |
|---|---|---|
| 1 | 290 | 0-07.07 గుంటలు |
| 2 | 291 | 0-11.5 గుంటలు |
| 3 | 292 | 0-11.5 గుంటలు |

చెక్కుబంది : తూ: శ్రీమతి ఎస్.శివజ్యోతి భూమి, ప: ఎన్.రామచంద్రుడు భూమి, ఉ: 40 అడుగుల రోడ్డు, ద: సర్వే నెంబరు 293 & 324లోని భూమి.

ఎన్.వి.భాస్కర్‌రెడ్డి, అడ్వకేట్ తాడిపత్రి.
సెల్ : 9849796061




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

04ATP13_04ATP13.qxd 25-06-2024 PM 09:53 Page 1



## నెలరోజులైనా కుళాయిలకు నీళ్లు వదలకపోతే ఏం తాగాలి..?!

**-ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయం ముందు ఇందిరానగర్ వాసుల ధర్నా-సిబ్బందిను నిలదీసి ఆగ్రహం వ్యక్తం చేసిన కాలనీ మహిళలు**

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త


ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందిను నిలదీస్తున్న దృశ్యం

నెలరోజులు దాటిపోయినా కుళాయిలకు నీళ్లు వదలకపోతే ఏం తాగాలని పట్టణంలోని ఇందిరా నగర్ వాసులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం వారు పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న వర్క్ ఇన్‌స్పెక్టర్ కుళ్లాయప్ప, ఇతర సిబ్బందిని చుట్టుముట్టి నిలదీశారు. కనీసం నెలకు ఒకరోజుకు నీళ్లు వదలడం లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ప్రజలకు రక్షిత మంచినీటి సక్రమంగా సరఫరా చేయనపుడు ఈ ప్రభుత్వాలు, ఇంత మంది అధికారులు, ఇంతపెద్ద వ్యవస్థ ఎందుకని నిలదీశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందుచూపు లేకుండా వ్యవహరించడంతోనే నేడు తాము తాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. గడిచిన 6 నెలల కాలంగా తాగునీటి కోసం పడరానిపాట్లు పడాల్సి వస్తోందని అయినా మాగోడు పట్టించుకునే నాధులే కరువయ్యారన్నారు. ఇంకెన్నాళ్లు తాము ఈ కష్టాలు పడాలని ప్రశ్నించారు. మాకు నీళ్లు ఎప్పుడు వదులుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది మాట్లాడుతూ నింబగల్లు స్కీమ్‌లో నీళ్లు లేవని పీఏబీఆర్ డ్యాం నుండి వచ్చే నీటితో బోరు నీటిని కలిపి పంపిణీ చేస్తున్నామని కాలనీకు నీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

## భూములు వేలం వేయకుండా సాగు హక్కులు మాకే ఇవ్వండి

**-దేవాదాయశాఖ అధికారులను కోరిన పొట్టిపాడు గ్రామ దళిత రైతులు**

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త


దేవాదాయశాఖ సిబ్బందికు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

గత 23 సంవత్సరాలుగా సాగు చేసుకొంటున్న భూములను వేలం వేయకుండా తమకే హక్కులు కొనసాగించాలని వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన భూముల సాగుదారులైన దళిత రైతులు దేవాదాయశాఖ అధికారులను కోరారు. గ్రామంలోని కాశీవిశ్వేశ్వరస్వామి, సుంకులమ్మ, ఆంజినేయస్వామి ఆలయాలకు చెందిన భూములను వేలం వేస్తున్నట్లు దేవాదాయశాఖ అధికారులు రెండు రోజుల క్రితం గ్రామంలో దండోరా వేయించడంతో వారు సీపీఐ, వివిధ దళిత సంఘాల నాయకులతో కలిసి ఉరవకొండకు వచ్చి గ్రూప్ టెంపుల్ ఈఓ కార్యాలయంలో సిబ్బందికు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగుదారులైన దళిత రైతులు రాజశేఖర్, సుంకన్న, శ్రీనివాసులు, పెన్నయ్య, గోవిందు, రామాంజినేయులు, కుళ్లాయప్ప, తిప్పన్న, లక్ష్మిదేవి, లక్ష్మిదేవి, శంకరన్న, తిరుపాలు తదితరులు మాట్లాడుతూ 1989 నుండి ఆయా ఆలయాలకు చెందిన భూములను సాగు చేసుకొంటూ దేవాదాయశాఖ నిర్ణయించిన గుత్తను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామన్నారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి గుత్తలు పెంచినా కడుతున్నామని ఈ భూములే తమకు జీవనాధారమని ఇప్పుడు వాటిని వేలం వేస్తే జీవనోపాధిను కోల్పోతామని సాగు హక్కును తమకే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, డీజీహెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, అంబేద్కర్‌సేన రాష్ట్ర నాయకులు బి.రమేష్, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర నాయకులు మధుబాబు, రాము, ఎంఆర్‌పీఎస్ నాయకులు ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు ఒకచోట.. పాఠశాలలు నిర్వహిస్తోంది మరోచోట..!

**-టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకుల పరిశీలనలో వెల్లడైన నిజాలు**

**-తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న టీఎన్‌ఎస్‌ఎఫ్**

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త


పాఠశాల చిరునామా తప్పుగా ఉందని చూపుతున్న టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

పట్టణంలోని వాణి విద్యానికేతన్ నిర్వహణ కోసం అనుమతి పొందేందుకు ఒక చిరునామా చూపి అనుమతులు పొందిన తరువాత పాఠశాలను ఎక్కడో మరో చిరునామాలో నిర్వహిస్తూ పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ అధికారులను బురిడి కొట్టిస్తున్నా అన్నీ తెలిసీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని టీఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి సుధాకర్ వాపోయారు. మంగళవారం పట్టణంలోని సదరు పాఠశాలను సందర్శించగా ఈ విషయం బహిర్గమైందని వారు తెలిపారు. గత 6 సంవత్సరాలుగా ఈ వ్యవహారం కొనసాగతుండగా విద్యాశాఖ అధికారి ఇదేమని ప్రశ్నించిన దాఖలాలే లేవన్నారు. మండల విద్యాధికారి ఒకేచోట దాదాపు 6 సంవత్సరాలకుపైగా విధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలలకు ఊతమిచ్చేలా వ్యవహరిస్తున్నాడన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న వాణి విద్యానికేతన్ పాఠశాలపైన వత్తాసు పలుకుతున్న మండల విద్యాధికారిపైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శాంతినికేతన్ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు ప్రశాంత్, షబ్బీర్ పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

**- డాక్టర్ శ్రీనివాసమూర్తి**

గుడిబండ, జూన్ 25 ప్రభాతవార్త



డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి

మడకశిర పట్టణ కేంద్రంలో నేడు బుధవారం నిర్వహించే ఎంఎల్‌ఏ ఎంఎస్.రాజు విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారిగా మడకశిర నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకేందుకు మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# యువరాజు పట్టాభిషేకానికి మకుటంలేని మహారాజు కృషి స్పూర్తిదాయకం

**- అలుపెరిగని గుండుమల కీలకపోరాట ప్రస్థానం ఈ విజయం**

**- నిరంతర శ్రామికం అసాధారణ వ్యూహం కీలకం ఎంఎస్ రాజు విజయం**


డిక్లరేషన్ ఫారం అందుకొంటున్న ఎంఎస్.రాజు (దాచిన చిత్రం)


సన్మానంతో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ →

మడకశిర జూన్ 25 ప్రభాతవార్త;

ఈ ఎన్నికల్లో అసాధారణ విజయం ఎంఎస్.రాజు సొంతం. అతి తక్కువ కాలంలో ప్రచారం చేసి అద్భుత విజయం అందుకొన్నారు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పట్టు నిలుపుకొన్నారు గుండుమల తిప్పేస్వామి. మొదట మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు సునీల్ కుమార్ కు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు కానీ అతను అభ్యర్థి అయితే మడకశిరలో తేదేపా కు ఓటమి తప్పదని తెలిసి కేవలం 18 రోజులు ఉండనగా ఎంఎస్.రాజుకు అధిష్ఠానం టికెట్ కేటాయించడంతో మడకశిర ప్రజల్లో ఉత్కంఠ ప్రారంభమైంది కానీ ఎంతో అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఉన్నాడని తమదే విజయమనే ధైర్యంతో ప్రచారాన్ని జోరుగా హుషారుగా అట్టహాసంగా ప్రారంభించారు. గుండుమల తిపేస్వామి జడ్పీచైర్మన్‌గా, బీసీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఎంతో రాజకీయ అనుభవం, ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఎంఎస్.రాజు మంచితనం వల్ల ఎంతో మంది చాణుక్యుల చతురతలను తిప్పి కొట్టి అపర చాణుక్యుడు తేదేపాకు విజయాన్ని అందించారు. ఓట్ల లెక్కింపు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. మొదటి రౌండ్ నుంచే తేదేపా అభ్యర్థి ఎంఎస్.రాజు వైకాపా అభ్యర్థి ఈరలక్కప్పల మధ్య విజయం దోబూచులాడింది. మొత్తం 18 రౌండ్ల లెక్కింపు సమయంలో ఇరు పార్టీల నాయకులు అభిమానులు మధ్య ఉత్కంఠ వాతావరణంలో చలికాలంలో చమటలు పట్టినంతగా ఇండియా పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్‌లో రెండు వికెట్లు మాత్రమే మిగిలి ఉండి 10 బంతులకు 18 పరుగులు భారత్ చేయాల్సి వస్తే ఎంత ఉత్కంఠ ఉందో అంత కంటే ఎక్కువ ఉత్కంఠను చవి చూసారు అంటే అర్థం చేసుకోవచ్చును. ఎట్టకేలకు ఉత్కంఠకు తెరదించుతూ ఎంఎస్.రాజు అద్భుత విజయాన్ని అందుకొన్నారు. ఒక ప్రక్క ఎంతో అనుభవం కలిగిన నాయకుడు మరొక ప్రక్క ఎక్కువ సీట్లు గెలిచిన పార్టీ ఉన్నా తన పంతంతో పరుగులు పెట్టిస్తూ మరో ప్రక్క నిరుత్సాహ పడకుండా ఉత్సాహంతో ఉరకలేపిస్తూ గుండుమల తిప్పేస్వామి వ్యూహ ప్రతివ్యూహాలతో అలుపెరుగని కీలక పోరాటంతో ఎట్టకేలకు మడకశిర కోటపై తేదేపా జెండా ఎగురవేశారు. యువరాజు ఎంఎస్.రాజు గెలిచేందుకు మకుటంలేని మహారాజు గుండుమల తిప్పేస్వామి కృషి స్పూర్తిదాయకమని ప్రజలు అంటున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్ సూచన**

ధర్మవరం రూరల్, జూన్ 25 ప్రభాతవార్త


మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్

పట్టణంలోని ప్రజలందరూ కూడా సీజనల్ వ్యాధులపట్ల తప్పక అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యమును పదిలం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేస్తూ ప్రస్తుతంజిల్లాలో డయేరియా అనే వ్యాధి రావడం జరుగుతోందని, డయేరియా అనగా వాంతులు, బేదులు అధికంగా కావడం అని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే, ఇంటిని కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు. బయట పెట్టే తొట్టెలో నీరు నిల్వ ఉంచరాదని, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలనే తెలిపారు. తాగునీటిని వేచి చేసి,చల్లార్చి, తాగాలని తెలిపారు. బయట ఫాస్ట్ ఫుడ్‌ను తినే అలవాటును చాలా తగ్గించుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు చేతులను పపరిశుభ్రంగా కడుక్కోవాలని, లేనియెడల అనారోగ్యం చోటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వేడిగా ఉ ండే ఆహారాన్ని మాత్రమే భుజించడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇంటిలోని ఆహారాన్ని మాత్రమే తినేలా అందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలు తాయని, ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని, వైద్యుల యొక్క సలహా సూచనలు తప్పక అమలు చేయాలని తెలిపారు. దోమల నివారణపై దోమతెరలు వాడుట, వేపాకు పొగను వేసుకొనుట లాంటివి చేసినప్పుడు అనారోగ్యాలు దరిదాపున చేరవు అని తెలిపారు. కావున పట్టణంలోని 40 వార్డుల ప్రజలు అనారోగ్యం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ, పట్టణ ప్రభుత్వ ఆసుపత్రులలోనూ వీరి వెంటనే వైద్య చికిత్సలు పొందాలని వారు సూచించారు.

# ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిని సందర్శించి ఇంచార్జ్ డీఎంహెచ్‌ఓ

**-డయేరియా కేసులు పెరుగుతుంటానికి కారణాలపై విచారణ -తాగునీటిలో వైరస్ పెరుగకుండా చూసుకోవాలని సూచన**



ప్రభుత్వాసుపత్రిలో డయేరియా రోగులతో మాట్లాడుతున్న ఇంచార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత, డీపీఎంఓ రవిశంకర్, ఎపిడమిక్ సెల్ సిబ్బంది,వైద్యులకు సూచనలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత

వార్త ప్రభావం

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రభుత్వ కమ్యూ నిటీ ఆసుపత్రిను మంగళవారం జిల్లా ఇంచార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత సందర్శించారు. ఉరవకొండ ప్రాం తంలో అధికమ వుతున్న డయేరి యా..! అన్న శీర్షికన ప్రతే ్యక కథనం వెలువడటంతో జిల్లా అధికారులు స్పందిం చారు. వాస్తవ పరిస్థి తులను తెలుసుకోవ దానికిగాను డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత, డీపీఎంఓ రవిశంకర్, జిల్లా ఎపిడమిక్ సెల్ నుంచి వేమారెడ్డి తదితరుల బృందం ఆసుపత్రికి చేరుకొని డయేరియాతో వార్డులో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి కారణాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో గడిచిన ఐదు రోజుల్లో 9 మంది ఇన్ పేషెంట్లు డయేరియాతో చికిత్సకై చేరినట్లు గుర్తించారు. కోనాపురం, షేక్షానుపల్లి, ఉరవకొండ, హోన్నూరు, మోపిడి, గడేహోతూరు తదితర గ్రామాలకు చెందిన వారు చికిత్స పొందుతుండగా కలుషితమైన నీరు తాగడం చేతనే వారు వాంతులు విరేచనాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజీ, డాక్టర్ గంగాధర్ తదితరులతో మాట్లాడి రోగులకు అందిస్తున్న చికిత్సపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. కుళాయిలకు రక్షిత మంచినీరు పక్షం రోజులకు ఒకసారి సరఫరా అవుతున్నట్లు తెలుస్తోందని దీని కారణంగా ప్రజలు నీటిని నిలువ చేసుకొంటుండటం ద్వారా నీటిలో వైరస్ ఉత్పత్తిఅయి ఆ నీటిని తాగిన వారు వాంతులు, విరేచనాలతో బాధపడాల్సి వస్తోందని అన్నారు. 1,000 లీటర్ల నీటిలో 2 నుంచి 3 గ్రాముల బ్లీచింగ్ పౌడర్ కలుపుకుంటే అందులో వైరస్ ఉత్పత్తిని అరికట్టవచ్చన్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడుతామని ఇంచార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత తెలిపారు. అనంతరం ఆరోగ్య, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ సాహితి, డాక్టర్ వినీత, పి.కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ లక్ష్మిచందన సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక కర్షక భవన నిర్మాణ పనులను పరిశీలించిన డాక్టర్ గేయానంద్

పుట్టపర్తి రూరల్ జూన్ 25 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా విమానాశ్ర యం ఎదురుగా సిపిఎం పార్టీ నిర్మించ తలపెట్టిన సిపిఎం కార్యలయభవనాన్ని మాజి ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మంగళవారం పరిశీలించి పూర్తి అయిన పనుల గురించి వవరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యలయ సిబ్బంది సిద్దు పలు విషయాలను గేయనంద్‌కు వివరించారు. మొదటి ఫ్లోర్ నిర్మాణ పనులు జరుగుతున్న తరుణంలో భవన నిర్మాన కార్మికులతో ఇది కార్మిక కర్షక భవనమని ఈ భవనం నిర్మాణానికి ఎంతో మంది కార్మిక సంఘాల నాయకులకు కార్మికులకు రైతులకు రైతు కూలీలకు ఉపమోగపడుతుందని అందుచేత దీని పనుల విషయంలో మీరు ఎంతో శ్రద్దతో మనసు పెట్టి పనులు వారికి సూచించారు. పేదల కోసం బడుగు జీవుల కోసం పరితపించే పార్టీ సిపిఎం పార్టీ అని ఆ పార్టీ జిల్లా కార్యయలం ఏర్పాటుకు ఎంతో మంది పార్టీ అభిమానులు,కార్యకర్తలు నాయకులల కృషితో తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడంతో నేటికి ఒకరూపం వచ్చిందని దీనినీ అందంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. ఈ సందర్భంగా గేయానంద్ వెంట సిపిఎం నాయకులు కార్యకర్తలు ఉన్నారు.


సిపిఎం కార్యాలయ భవనాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ గేయానంద్

## ఆస్తికోసం కన్న తల్లినే హత మార్చిన తనయుడు


అంజి


ప్రభాకర్

పావగడ, జూన్ 25 ప్రభాతవార్త

పావగడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచురాజునహళ్లి గ్రామ శివారులో ఉన్న నీలగిరి వనం వద్ద మడకశిర తాలూకాకు చెందిన ఎల్లోటి చంద్రక్క (55) హత్యకు గురైన సంఘటన విధితమే. ఈ హత్యకు హతూలి కొడుకు అంజి, పావగడ తాలూకా సూలనాయకన హళ్లికి చెందిన ప్రభాకర్‌లుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హతురాలికి ఐదు ఎకరాల భూమి ఉందని దానిని కూతురికి రాసిస్తుందేమోనన్న అనుమానంతో హతురాలు చంద్రక్కతో కొడుకు తరచూ గొడవ పడేవాడని అదే విధంగా గురువారం చంద్రక్కతో కొడుకు గొడవ పడి ఆయన బావమరిది ప్రభాకర్‌తో ఇద్దరు కలసి మాచురాజునహళ్లి నీలగిరి వద్ద గొంతు కోసి హత్య చేశారన్నారు. నింధితులను ఎల్లోటి గ్రామం వద్ద అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని పావగడ కోర్టుకు హాజరు పరచగా జడ్జి వారిని మధుగిరి జైలుకు ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు.

## జాతీయ రెడ్ క్రాస్ సంస్థ చైర్మెన్‌గా జిఎం శేఖర్

గోరంట్ల జూన్ 25 ప్రభాతవార్త


జిఎం శేఖర్

శ్రీసత్యసాయి జిల్లా జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షునిగా జిఎం శేఖర్ మరోసారి ఎంపికయ్యారు. ఈయన గత మూడు సంవత్సరాల నుండి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన చేసిన సేవ కార్యక్రమాలు, తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని మరోసారి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేదన గ్రామీణ ప్రజలకు రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా లబ్ది చేకూరిందని బ్లడ్ డొనేటర్స్ ద్వారా సేకరించిన నిరుపేద ప్రజలకు అందించి ఎంతో మందికి ప్రాణదానం చేసినట్లు ఈ రెడ్ క్రాస్ సంస్థకేంద్ర ప్రభుత్వ ఆధీనం లోకి ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తుందని విపత్తులు సంభవించినటపుడు సంస్థ ప్రజలకు సేవ చేయడానికి సన్నద్దమై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మేదర శ్రీనివాసులు, ఈశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ముంతాంజ్, లక్ష్మిదేవి, హారిష్, లక్ష్మినారాయణ. కాచర్ల హరిష్, నరేష్, జనసేన నాయకులు, సంతోష్, సురేష్, చిలమరత్తూరు వెంకటేష్, శ్రీసత్యసాయి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కొండమరాజు, లాయర్ హరికృష్ణ, జ్యోతిప్రసాద్, రామాంజనేయులు, మల్లికార్జున, డాక్టర్ రాఘవేంద్ర, భాస్కర్‌రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన పశువుల సంత వేలం పాట

గుడిబండ, జూన్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రతి వారం నిర్వహించే పశువుల సంత వేలం పాటను మంగళవారం సర్పంచు కరుణాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈఓఆర్‌డి నాగరాజునాయక్, పంచాయితీ కార్యదర్శి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వారం నిర్వహించే పశువుల సంతను గుడిబండ గ్రామానికి చెందిన శ్రీరామప్ప అత్యధజకంగా 41లక్షలు 50 వేల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. అలాగే కూరగాయాల సంతను పురుషోత్తం అనే వ్యక్తి అత్యధికంగా లక్షా ఎనభై వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు.

## ఇంటింటికీ వెళ్లి డయేరియాపై అవగాహన కల్పించండి

**-పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.వి.అనికేత్**

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ పి.వి.అనికేత్

5 సంవత్సరాల పిల్లలు ఎక్కువగా డయేరియా (అతిసార) బారి నపడే అవకాశం ఉందని ఈ విషయాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి జాగ్రత్తలను వివరించాలని వైద్యాధికారి డాక్టర్ పి.వి.అనికేత్ సూచించారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ క్షేత్ర సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.వి.అనికేత్ మాట్లాడుతూ ఇళ్లలో ఐదు సంవత్సరాల వయసుగల పిల్లలు ఉంటే ప్రతి ఒక్కరికి రెండు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ టాబ్లెట్లు ఇవ్వాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, సురక్షితమైన మంచినీటిని తాగాలని తెలియజేయాలన్నారు. మరుగుదొడ్లను వినియోగించాలని, మల విసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించాలన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అతిసార వ్యాధి లక్షణాలు, చికిత్స విధానాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ, ఎంపీహెచ్‌ఈఓ గోవిందు, సూపర్‌వైజర్ నాగరత్న, ఆరోగ్య సహాయకుడు ప్రసాద్‌రావు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ సర్వీసుల మొత్తాన్ని వెంటనే చెల్లించండి

**- మోపిడి సచివాలయం తనిఖీలో ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి**

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త


మోపిడి సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఈఓఆర్డీ పి.చంద్రమౌళి

సచివాలయంలో ఈ సర్వీసుల ద్వారా వసూళు అయిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలని సచివాలయ సిబ్బందిను ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి ఆదేశించారు. మంగళవారం ఆయన మోపిడి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా అందించిన ఈ సర్వీసుల గూర్చి ఆరాతీసి వాటి మొత్తాలను వెంటనే చెల్లించాలని, హాజరు పట్టికను సక్రమ పద్దతిలో నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులు సమయ పాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను తనిఖీ చేసి తడి, పొడి చెత్త సేకరణ తరువాత సంపద సృష్టి అంశాలపై ఆరా తీశారు. గ్రామంలో బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన నేను బడికి పోతా కార్యక్రమం అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరినీ తప్పక బడిలో చేర్పించాలి

**-నేను బడికి పోతా కార్యక్రమంపై ఎంపీడీఓ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం**

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

బడి ఈడు కల్గిన 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలోపు పిల్లలందరినీ తప్పక బడిలో చేర్పించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు సూచించారు. పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాన్నం ఆయన 'నేను బడికి పోతా' కార్యక్రమంపై ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, ఎంఈఓలు హెచ్.ఈశ్వరప్ప, పి.రమాదేవితో కలిసి మండలస్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు మాట్లాడుతూ బడి ఈడు కల్గిన ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొంటున్న విద్యార్థులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపాయాల గూర్చి పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ఆయన జూలై నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌పై ప్రభుత్వం జారీ చేసిన తాజా మార్గదర్శకాలపై వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.